ఆరోగ్య భారత్‌గా ఎదగాలి

- పాలమూరు ఎంపీ డీకే అరుణ
- పేట ఎమ్మెల్యే పీఏ చెక్కులందించడంపై ఆగ్రహం

జానంపేటలో పరిశోధన కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ డీకే అరుణ

మూసాపేట, అక్టోబర్ 30: ఆరోగ్య భారత్‌గా ఎదగాలన్నదే పీఎం మోదీ ఆకాంక్ష అని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని జానంపేట పీహెచ్‌సీ ఆవరణలో ఆదర్శ గ్రామీణ పరిశోధన విభాగ కేంద్రాన్ని పరిశోధన కేంద్రం ప్రతినిధులతో కలిసి ఎంపీ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిశోధన కేంద్రం మంజూరుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. పరిశోధన కేంద్రం సైంటిస్ట్ డాక్టర్ ఉదయ్‌కుమార్, జాతీయ పోషకాహార సంస్థ నోడల్ ఆఫీసర్, సైంటిస్ట్ డాక్టర్ భాను ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు అనారోగ్య సమస్యలు ఎందుకు వస్తున్నాయనే అంశంపై, వాటి నివారణకు అందించాల్సిన మినరల్స్‌పై పరిశోధన కొనసాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రశాంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, పరిశోధన కేంద్రం ప్రతినిధులు ఉదయ్‌కుమార్, అర్లప్ప, ఏఈ ధారాసింగ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పథకాలను అమలు చేయాలి

నారాయణపేట, అక్టోబర్ 30 : పట్టణంలోని వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో బుధవారం జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ కమిటీ(దిశ) మొదటి సమావేశం నిర్వహించారు. 44శాఖల పరిధిలో కేంద్ర, రాష్ట్ర నిధులతో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న పథకాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో లోటు పాట్లు ఉంటే సరి చేసుకొని పూర్తి స్థాయిలో అమలు జరిగి ప్రజలకు ఉపయోగపడేలా సమావేశంలో సమీక్షించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఇటీవల చేనేత జౌళి శాఖకు సంబంధించి లబ్ధిదారులకు ఎమ్మెల్యే పీఏ చెక్కులను ఎలా అందజేస్తారని, ఎమ్మెల్యే లేకపోతే మున్సిపల్ చైర్‌పర్సన్‌తో ఇప్పించాలని చేనేత జౌళిశాఖ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్, పుర చైర్‌పర్సన్ అనసూయ, జెడ్పీ సీఈవో జ్యోతి పాల్గొన్నారు.

మినీ క్రికెట్ స్టేడియం ప్రారంభం..

నారాయణపేట టౌన్, అక్టోబర్ 30 : యాద్గీర్ రోడ్‌లో మాజీ కౌన్సిలర్లు సుజాత, కృష్ణ కుమారులు కార్తీక్, ఓంకార్ నిర్వహిస్తున్న మినీ క్రికెట్ స్టేడియాన్ని ఎంపీ డీకే అరుణ బుధవారం ప్రారంభించారు.

ఉద్యమానికి ఊపిరి నింపిన పీయూ

సరస్వతి దేవీ చిత్రపటానికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే, వీసీ, రిజిస్ట్రార్

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ విద్యావి భాగం, అక్టోబర్ 30: తెలంగాణ ఉద్యమానికి పాలమూరు యూనివర్సిటీ ఊపిరిగా నిలిచిందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. యూనివర్సిటీలో ఇంజినీరింగ్, లా కళాశాలల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి లభించడంతో బుధవారం పీయూలో నిర్వహించిన అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పాలమూరు చిరకాల స్వప్నం నెరవేరినట్లయిందని పేర్కొన్నారు. పీయూ వీసీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. వచ్చే విద్యా సంవత్సరం నుంచి మూడు బ్రాంచ్‌లతో ఇంజినీరింగ్ తరగతులు ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, పీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకిరణ్, కంట్రోలర్ ఆఫ్ విభాగాధిపతులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జలజం సత్యనారాయణ క్రికెట్ టోర్నీ

మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 30: జిల్లా కేంద్రంలోని ఎండీసీఏ మైదానంలో బుధవారం జలజం సత్యనారాయణ 3వ క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహంగా ప్రారంభమైంది. ఈ టోర్నీని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, నిర్వాహకులు సుష్మరాయి, రవిచందర్ హాజరై ప్రారంభించారు. జలజం సత్యనారాయణ ట్రోఫీ కోసం జిల్లాలోని 26 ప్రైవేట్ స్కూళ్ల జట్లు పాల్గొన్నాయి. మొదట బ్యాటింగ్ చేసిన అపెక్స్ స్కూల్ 10 ఓవర్లలో 96 పరుగులు చేసి 5వికెట్లు కోల్పోయింది. అనంతరం బ్యాటింగ్ చేసిన బాష్యం స్కూల్ జట్టు 10ఓవర్లలో 61 పరుగులు చేసి 9 వికెట్లు కోల్పోయింది. అలాగే దాక్ష స్కూల్ జట్టు 10ఓవర్లలో 110 పరుగులు చేసి 9 వికెట్లు కోల్పోయింది, డివిన్ని స్కూల్ జట్టు 10 ఓవర్లలో 101 పరుగులు చేసి ఆలౌట్ అయింది. మొదటిరోజు అపెక్స్ స్కూల్, దాక్ష స్కూల్ జట్లు విజయం సాధించాయి. కార్యక్రమంలో ఎండీసీఏ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, ఉపాధ్యక్షుడు సురేశ్, వేణుగోపాల్, వినోద్, అరుణ్, బాలు, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్లలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

నారాయణపేటలో పటాకులు కాల్చి సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

పోరాట ఫలితమే చార్జీల పెంపు వెనక్కి..

- జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య
- పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్న బీఆర్ఎస్ నాయకులు

జడ్చర్ల టౌన్, అక్టోబర్ 30: బీఆర్ఎస్ పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచే ప్రతిపాదన వెనక్కి తీసుకుందని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య పేర్కొన్నారు. బుధవారం విద్యుత్ చార్జీల పెంపును ఉపసంహరించుకున్నట్లు ఈఆర్సీ చైర్మన్ రంగారావు ప్రకటించిన నేపథ్యంలో జడ్చర్లలోని సిగ్నల్ తండ్డ కూడళిలో బీఆర్ఎస్ నాయకులు పటాకులు కాల్చి సంబురాలు జరుపుకొన్నారు. అనంతరం మాజీ మంత్రి లక్ష్మారెడ్డి నివాసంలో బీఆర్ఎస్ నాయకులు విలేకరులతో మాట్లాడారు. విద్యుత్ చార్జీలను పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన దరి మిలా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు జగదీశ్వర్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేస్తూ విద్యుత్ శాఖ నియంత్రణ మండలికి ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని దేవుళ్ల మీద చేసిన ప్రమాణాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. 6 గ్యారెంటీలు, 420 హామీలను మరచి పోయిన సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుపై ఆరోపణలు, విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయకుండా బీఆర్ఎస్ నేతలపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, విద్యార్థులు, రైతులు, వృద్ధులకు ఇచ్చిన హామీలు ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాల్సిన బాధ్యత సీఎంకు ఉందన్నారు. రాష్ట్రంలో 24 గంటలు విద్యుత్ సరఫరా ఇచ్చిన ఘనత కేసీఆర్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పిట్టల మురళి, మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, నాగిరెడ్డి, ధనీశ్, శ్రీను, ప్రదీప్, బాలు, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు తప్పిన ముప్పు

నారాయణపేట, అక్టోబర్ 30 : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై మోపాలనుకున్న రూ.18,500 కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని ఆపిన సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం జిల్లా కేంద్రంలో పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని సత్యనారాయణ చౌరస్తా వద్ద పటాకులు కాల్చారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు విజయ్‌సాగర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పోరాటంతోనే ప్రజలకు కరెంట్ చార్జీల పెంపు ముప్పు తప్పిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, కౌన్సిలర్ గురులింగప్ప, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ జగదీశ్, నాయకులు ప్రతాప్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వెంకట్రాములు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పోరాటంతోనే నిర్ణయం వెనక్కి

గండీడ్, అక్టోబర్ 30: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కృషితోనే ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయం వెనక్కి తీసుకుందని బీఆర్ఎస్ ఉమ్మడి మండలాధ్యక్షుడు పెంట్యానాయక్, బిక్షపతి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రూ.18,500 కోట్ల విద్యుత్ చార్జీలు పెంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతిపాదనను బీఆర్ఎస్ చేసిన పోరాటం తోనేరద్దు చేసుకుందని తెలిపారు.

కాంగ్రెస్‌కు కాలం చెల్లింది

కోస్గి, అక్టోబర్ 30 : రాష్ట్రంలో కాంగ్రెస్‌కు కాలం చెల్లిందని గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ శాసం రామకృష్ణ అన్నారు. బుధవారం కోస్గిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేండ్లు 24గంటల కరెంటు రైతులకు కేసీఆర్ సర్కారు అందించగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే కోతలతో ప్రజలకు ఇబ్బందులు గురిచేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై మోపాలనుకున్న రూ.18,500 విద్యుత్ చార్జీల భారాన్ని బీఆర్ఎస్ తోనే నిలిచి పోయిందన్నారు. ప్రజలను ఇబ్బందులు పెట్టాలని చూస్తే సహించేది లేదన్నారు. పరిపాలన చేతగాక సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిగత కక్షసాధింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. సమావేశంలో కౌన్సిలర్ జనార్దన్‌రెడ్డి, వెంకటేశ్‌గుప్తా పాల్గొన్నారు.

కుటుంబ సర్వే సమగ్రంగా నిర్వహించాలి

- కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, అక్టోబర్ 30: తప్పులకు ఆస్కారం లేకుండా సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణ పక్కాప్రణాళికతో ముందుకు సాగాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలో అర్బన్, రూరల్ మండలాల ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్‌లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. సర్వేలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలు సేకరించాల్సి ఉంటుందన్నారు. అనంతరం సర్వే విధి విధానాలు, మార్గదర్శకాలపై సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో నవీన్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, సర్వేల్యాండ్ రికార్డ్స్ ఏడీ కిషన్‌రావు, రీసోర్స్‌పర్సన్ బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేను పక్కాగా చేయాలి

జడ్చర్ల, అక్టోబర్ 30: ఇంటింటి కుటుంబ సర్వేను తప్పులేకుండా సమగ్రంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని ఎన్యుమరేటర్లకు బుధవారం సర్వేపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జెడ్పీ సీఈవో వెంకటేశ్‌రెడ్డితో కలిసి హాజరై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయకుమార్, పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు, టీఏలు, అంగన్‌వాడీలు ఉన్నారు.

తప్పులుండొద్దు: డీఆర్డీవో

హన్వాడ, అక్టోబర్ 30: నవంబర్ 6వ తేదీ నుంచి నిర్వహించే కుటుంబ సర్వేను సమగ్రంగా నిర్వహించాలని డీఆర్డీవో నర్సింహులు పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఇంటింటా కుటుంబ సమగ్ర సర్వేపై ఆయా గ్రామాల కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, వివిధ శాఖాల అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తాసీల్దార్ కిష్ట్యానాయక్, ఎంపీడీవో యశోదరమ్మ, ఎంఈవో గోపాల్‌నాయక్, ఏవో కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మార్గదర్శకాలను వివరిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

పాలమూరు, నారాయణపేట జిల్లాల్లో..

మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లోని ఆయా మండలాల ఎంపీడీ కార్యాలయాల్లో ఎన్యుమరేటర్లకు కుటుంబ సర్వేపై మండల స్థాయి అధికారులు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి సర్వే అంశాలపై సూచనలు చేశారు.

భక్తులకు ఇబ్బందులు తలెత్తొద్దు

- కలెక్టర్ విజయేందిర బోయి

దేవరకద్ర రూరల్/చిన్నచింతకుంట, అక్టోబర్ 30: కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం కురుమూర్తి ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వాహనాల పార్కింగ్ వసతి, దర్శనం చేసుకునే భక్తులకు రద్దీ కలుగకుండా క్యూ వసతులపై పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పుష్కరిణి, తాగునీటి వసతి, విద్యుత్, కల్యాణకట్టపై మాట్లాడారు. వైద్యారోగ్య సిబ్బంది జాతరలో కావాల్సిన మందులు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్పీ రాములు, సీఐ రామకృష్ణ, ఎస్సై శేఖర్, ఈవో మదనేశ్వర్‌రెడ్డి, పాలక మండలి అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి

నవాబ్‌పేట, అక్టోబర్ 30: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి తెలిపారు. మండలంలోని లింగంపల్లి ఉన్నత పాఠశాల జీహెచ్‌ఎం వెంకట్‌రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తేనే వ్యక్తిగతంగా గుర్తింపు లభిస్తుందన్నారు. పవిత్ర వైన ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేయాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్థులు జీహెచ్‌ఎం వెంకట్‌రెడ్డిని పూలమాల, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, మాజీ ఎంపీపీ శీనయ్య, జీహెచ్ఎంలు దశరథ్‌నాయక్, జగదీశ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వాలి

బాలానగర్ (రాజాపూర్), అక్టోబర్ 30: ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ప్రభుత్వం సకాలంలో జీతాలు ఇవ్వాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కేవీఎన్ రెడ్డి అన్నారు. బుధవారం రాజాపూర్ జీపీ ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. పీఆర్సీ ఇస్తామని హామీలే తప్పా ఇచ్చే దాఖలాలు కనిపించడం లేదన్నారు. డీఏ ఇవ్వడం లేదని, పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. ఉద్యోగులు దాచుకున్న పీఎఫ్ డబ్బులు ఇవ్వడం లేదని విమర్శించారు.

మాదకద్రవ్యాలను నియంత్రించాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, అక్టోబర్ 30: జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు అన్నిశాఖలు సమన్వయంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ మోహన్‌రావు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో మాదక ద్రవ్యాల నియంత్రణ, అవగాహనపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశంలో మాట్లాడారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, ఐసీడీఎస్ అధికారిణి జరీనా, విద్యా శాఖ అధికారులు, కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

'ప్రజాసమస్యలపై పోరాటం'

మద్దూర్ (కొత్తపల్లి) అక్టోబర్ 30 : బీఆర్ఎస్ పోరాట ఫలితంగానే విద్యుత్ చార్జీలు పెంచలేదని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెన్నంటే ఉంటామని పార్టీ మండలాధ్యక్షుడు గోపాల్ అన్నారు. మండల కేంద్రంలోని షా గార్డెన్‌లో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికార దాహంతో సాధ్యం కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలను గాలి కొదిలేసిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన నిలుస్తుందన్నారు. సమావేశంలో జగదీశ్వర్, విజయభాస్కర్‌రెడ్డి, అనంత్‌రెడ్డి, శేఖర్, రాములు, నరేశ్, బాల చందర్‌గౌడ్, కృష్ణనాయక్, ఫీర్ అహ్మద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిషేధిత గుట్కా ప్యాకెట్ల పట్టివేత

నారాయణపేట, అక్టోబర్ 30 : పట్టణంలోని బాపూనగర్‌లోని కిరాణాషాపులో బుధవారం పోలీసులు దాడులు నిర్వహించి నిషేధిత గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నారు. ఎస్సై వెంకటేశ్వర్లు కథనం ప్రకారం.. బాపూనగర్‌లోని శ్రీనివాస్ కిరాణం షాపులో అంబర్ జర్దా, గుట్కా ప్యాకెట్లు అమ్ముతున్నారన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి రూ.6,120 విలువైన వాటిని స్వాధీనం చేసుకొని శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పీయూను ప్రథమస్థానంలో నిలపాలి

క్రీడాకారులతో ఇన్‌చార్జి రిజిస్ట్రార్, పీడీలు

మహబూబ్‌నగర్ విద్యావి భాగం, అక్టోబర్ 30: పాలమూరు యూనివర్సిటీ ప్రథమ స్థానంలో నిలపాలని పీయూ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి సూచించారు. సౌత్‌జోన్, ఇంటర్ యూనివర్సిటీ ఆల్‌ఇండియా పోటీలకు పీయూ బాస్కెట్‌బాల్(పురుషుల) జట్టు బుధవారం చెన్నై బయలుదేరి వెళ్లింది. ఈ సందర్భంగా క్రీడాకారులకు ట్రాక్ సూట్, టీంకు యూని ఫాక్స్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవంబర్ 1నుంచి 5వ తేదీ వరకు జరిగే పోటీల్లో జట్టు పాల్గొంటుందన్నారు.

ఎన్టీఆర్ కళాశాలలో ఏకో ఫ్రెండ్లీ దీపావళి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 30: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం ఏకో ఫ్రెండ్లీ దీపావళి నిర్వహించారు. విద్యార్థినులు బంకమట్టి, గోధుమ పిండి, నారింజ, నిమ్మ, ఫ్యాషన్ ఫ్రూట్, ఉసిరిఫలాలతో తయారు చేసిన ప్రమిదలను ప్రదర్శించారు.

ఫిబ్రవరి నాటికి బ్రిడ్జి పనులు పూర్తి

జడ్చర్ల, అక్టోబర్ 30: మున్సిపాలిటీలోని సిగ్నల్ గడ్డ ప్రాంతంలో రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులను ఫిబ్రవరిలోగా ఒక సైడు పూర్తి చేసి వాహనాల రాక పోకలు సాగేలా చేస్తామని 167జాతీయ రహదారి విస్తరణ రోడ్డు కాంట్రాక్టర్ తెలిపారు. బుధవారం జడ్చర్లకు చెందిన పురప్రముఖులు, వివిధ రాజకీయ నాయకులు జడ్చర్లలోని 167వ జాతీయ రహదారి విస్తరణ పనులను పరిశీలించారు. రోడ్డు విస్తరణ పనులు ఆలస్యంగా జరుగుతుండడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని, రోడ్డు పనులను త్వరగా పూర్తిచేయాలని రైల్వే, ఆర్‌అండ్‌బీ అధికారులకు విన్నవించారు. రోడ్డు విస్తరణ పనులు రోజురోజుకు ఆలస్యం అవుతుండడం, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో పట్టణవాసులు బుధవారం రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి నిర్మిస్తున్న కాంట్రాక్టర్‌ను పిలిపించి పనుల పురోగతిపై చర్చించారు. రైల్వే విద్యుత్ లైన్ ఉండడం చేత పనులు ఆలస్యమవుతున్నాయని ఫిబ్రవరిలోగా బ్రిడ్జి నిర్మాణం చేస్తామని కాంట్రాక్టర్ చెప్పాడు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- సీనియర్ సివిల్ జడ్జి ఇందిర

జడ్చర్ల, అక్టోబర్ 30: బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి ఇందిర పేర్కొన్నారు. మండలంలోని చిట్టి బోయినపల్లి బాలికల గురుకుల కళాశాలలో బుధవారం లీగల్‌సెల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లోక్‌అదాలత్‌లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బాలికలు చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని, ముఖ్యంగా బాలకార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ఉన్న చట్టాలను క్షుణ్ణంగా చదవాలని సూచించారు. బాలికలు ఇతర వ్యవహారాలపై కాకుండా చదువుపై దృష్టి పెట్టాలని, ఉన్నత చదువులే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో జడ్చర్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగయ్య, సీనియర్ న్యాయవాది మాలిక్‌షాఖీ, పురుషోత్తమరావు, రాములు, కళాశాల ప్రిన్సిపాల్ భవానీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి ఇందిర

అధునాతన పద్ధతులు పాటించాలి

మూసాపేట, అక్టోబర్ 30: రైతులు అధునాతన పద్ధతులను వినియోగిస్తూ వ్యవసాయంలో అధిక లాభాలు సాధించాలని ప్రొఫెసర్ అర్చన సూచించారు. మండలంలోని వేములలో బుధవారం మహబూబ్‌నగర్ ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో పాలెం వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు, శాస్త్రవేత్తల బృందం సభ్యులతోపాటు కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయం మూసపద్ధతులను వీడాలని సూచించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు పంటలను ప్రదర్శిస్తూ వాటిపై అవగాహన కల్పించారు. అదేవిధంగా పంటలు, వాటితో వచ్చే లాభాలు, తెగుళ్లు, వాటి నివారణ చర్యలపై వివరించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ భరత్‌భూషణ్, శాస్త్రవేత్తలు శైలి, శ్రీధర్, అర్చన, ఏవో అనిల్‌కుమార్, అధికారులు, గ్రామ రైతులు, పెద్దలు పాల్గొన్నారు.

పంటలకు మద్దతు ధర చెల్లించాలి

ఊట్కూర్, అక్టోబర్ 30: పంటలన్నింటినీ ప్రభుత్వం మద్దతు ధరలు చెల్లించి కొనుగోలు చేయాలని ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకటిరెడ్డి, సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి సలీం డిమాండ్ చేశారు. ఏఐపీకేఎస్ ఆధ్వర్యంలో బుధవారం తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పత్తికి క్వింటాకు రూ.18,500, వరికి మద్దతు ధర రూ.5000 చెల్లించాలని కోరుతూ తాసీల్దార్ చింతరవికి వినతి పత్రం అందజేశారు. చంద్రాములు, అంజప్ప, బాబు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

జీపీ నిధుల దుర్వినియోగంపై రేపటి నుంచి విచారణ

నవాబ్‌పేట, అక్టోబర్ 30: మండలంలోని వివిధ జీపీల పారిశుధ్యం నిధుల్లో చోటుచేసుకున్న అవినీతి అక్రమాలపై బయటపడేదుకు సంబంధిత అధికారి, సిబ్బంది ముమ్మరంగా పైరవీలు చేస్తున్నట్లు తెలిసింది. నకిలీ బిల్లులు సృష్టించి నాణ్యత లేని బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ మిషన్లు, సింగిల్‌ఫేజ్ మోటర్లు కొనుగోలు చేసి.. డబ్బులు స్వాహా చేసిన విషయమై అటు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, ఇటు కలెక్టర్ విజయేందిర బోయి సీరియస్‌గా పరిగణించి జిల్లా అధికారులను విచారణకు ఆదేశించారు. జిల్లాస్థాయిలోని ముగ్గురు ఉన్నతాధికారులు విచారణ చేపట్టాల్సి ఉండగా.. శాఖాపర వైన పనివల్ల వారు విచారణ ప్రారంభించనట్లు తెలిసింది. ఈ విచారణ నవంబర్ 1వ తేదీన ప్రారంభిస్తామని జిల్లా స్థాయి అధికారి ఒకరు నమస్తే తెలంగాణకు తెలిపారు. అంతలోపే ఏమైనా చేసి సయోధ్య కుదుర్చుకోవాలనే లక్ష్యంతో సదరు అధికారి.. పంచాయతీ అధికారులతో మంతనాలు జరుపుతున్నట్లు తెలిసింది. తాము ఎలాంటి అవకతవకలు చేయకపోయినా.. అధికారులు మాత్రం మాపైనే భారం మోపేందుకు ప్రయత్నిస్తున్నారని పంచాయతీ కార్యదర్శుల